ప్రజాశక్తి
బుధవారం 6 ఆగస్టు 2025 | 5 | విజయనగరం



బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించాలి

కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

పి 4 కింద జిల్లాలో నున్న 67 వేల బంగారు కుటుంబాల అవసరాలను 2 రోజుల్లో గుర్తించాలని జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఇంతవరకు 34 శాతం మాత్రమే బంగారు కుటుంబాల అవసరాలు గుర్తించారని, శత శాతం సర్వే త్వరగా జరిపి మార్గదర్శులకు అనుసంధానం చేయాలని తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో 67 వేల బంగారు కుటుంబాలకు గాను 29 వేల కుటుంబాలను మాత్రమే దత్తత తీసుకున్నారని, మిగిలినవి వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ విషయంలో ప్రతి రోజు సమీక్షిస్తామని, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు దీనిపైనే ఎక్కువ దృష్టి పెట్టాలని, అర్హత లేని వారిని గుర్తిస్తే వారిని ఆర్థికేతర కేటగిరిలో పెట్టాలని తెలిపారు. ప్రాధాన్యత నిచ్చి పి4 కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలిపారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాల్సిందే

వామపక్షాలు, ప్రజావేదిక ఆధ్వర్యాన నిరసనలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రజలపై భారాలు వేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్తు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఉపసంహరించాలని, ట్రూ అప్‌ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాలు, ప్రజావేదిక ఆధ్వర్యాన మంగళవారం జిల్లా వ్యాప్తంగా విద్యుత్తుశాఖ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపారు. కలెక్టరేట్ సమీపాన విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద నిరసనను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని చెప్పి మాట తప్పి ప్రజలను మోసగించిందని, స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండని చెప్పిన లోకేష్ నేడు ఇంటింటికి మీటర్లు బిగించడమంటే ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. అధికారంకోసం ప్రజలకు మాయ మాటలు చెప్పి నేడు వైసిపి ప్రభుత్వం చేపట్టిన విధంగా కూటమి పాలకులు ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తున్నారన్నారు. మరో వైపు ట్రూ అప్‌ఛార్జీలు పేరుతో పెద్ద ఎత్తున భారాలు వేయడం దుర్మార్గమన్నారు. స్మార్ట్‌మీటర్లు బిగించేందుకు ఇళ్లకు వస్తే అడ్డుకుని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు, జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, వెంకటేష్, నగర కమిటీ సభ్యులు బంగారం, రమణ, సిపిఐ నాయకులు రమణమ్మ, గంగరాజు పాల్గొన్నారు..



గజపతినగరంలో వినతినిస్తున్న నాయకులు

సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యాన ర్యాలీ

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం పార్కు నుంచి గంటస్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రెడ్డి నారాయణరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలు వేసే స్మార్ట్ మీటర్లను బిగించేందుకు ఇళ్లకు వస్తే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

విద్యుత్తుశాఖ కార్యాలయం వద్ద ధర్నా

బొబ్బిలి : విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఒమ్మి రమణ, ఇఫ్టూ నాయకులు వెన్నెల వేణు, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పుణ్యవతి డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇకు వినతిపత్రం అందజేశారు.

మెంటాడ : మండలంలోని ఇప్తం వలస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తామరాపల్లి సోములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మంగళగిరి అప్పల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు అన్నారు. నాయకులు కొండల కరువులు, జగ్గిన్ని సత్యారావు, మన్యపురి సన్యాసి రావు, మద్దిలకృష్ణ, కె.రమణ, సిపిఐ నాయకులు ఎం.పాపారావు, న్యూ డెమోక్రసీ నాయకులు కె.అప్పలసూరి, కాంగ్రెస్ నాయకులు కె.పద్మనాభం పాల్గొన్నారు.

వేపాడ: జాకేరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో నాయకత్వంలో స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ మాట్లాడారు. సిపిఎం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఎడిఇ కార్యాలయం వద్ద ధర్నా

గజపతినగరం రూరల్: స్థానిక విద్యుత్తుశాఖ ఎడిఇ కార్యాలయం వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో స్మార్ట్‌మీటర్లు వద్దని ధర్నా చేపట్టారు. వేదిక నాయకులు జి .శ్రీనివాస్, పురం అప్పారావు మాట్లాడుతూ తక్షణమే స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. లక్ష్మి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాట స్ఫూర్తితో ప్రజలంతా స్మార్ట్ మీటర్లు రద్దుకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎలక్ట్రికల్ ఎఇకి వినతి పత్రాన్ని ఇచ్చారు. సిఐటియు నాయకులు డి.సింహాద్రి, ఎపి రైతు సంఘం నాయకులు టి. పైడప్పనాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. నాగేశ్వరరావు, ఐద్వా నాయకులు అచ్చియమ్మ, లక్ష్మి, సత్యం, రమణ, సోమేశు, కిరణ్, తౌడు, తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాలు



విజయనగరంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

బొండపల్లి : స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ స్థానిక విద్యుత్తుశాఖ ఎఇ బండారు శ్రీనుకు ప్రజా వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, టి.పైడిపునాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ఈదిబిల్లి అప్పారావు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: అదానీ స్మార్ట్ మీటర్లు పెట్టవద్దంటూ కొప్పెర్ల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు ధర్నా చేశారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఎఇకి అందజేశారు. ధర్నాలో సిపిఎం నాయకులు బి. సూర్యనారాయణ, బి.నరసింగరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

కొత్తవలస: స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎఇ అప్పారావుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ప్రజా సంఘాల నాయకులు కొల్లి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. స్మార్ట్‌మీటర్లను ప్రజలంతా తిప్పికొట్టాలని సిపిఎం నాయకులు టివి రమణ, అంబళ్ల గౌరినాయుడు పిలుపునిచ్చారు.

లక్కవరపుకోట : విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడారు. కార్యక్రమంలో గుంపు కృష్ణమూర్తి, తరుణ వెంకటరమణ, గొల్లదేవి, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చీపురుపల్లి సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రజావేదిక నాయకులు

ముసిరాంలో వృద్ధుడు హత్య

నాటు తుపాకీతో కాల్చి చంపిన నిందితుడు • ఆస్తి తగదాయే కారణం?

ప్రజాశక్తి- కొత్తవలస, విజయనగరం కంటోన్మెంట్

ఆస్తి వివాదం ఒక వృద్ధుడి ప్రాణాన్ని బలి తీసుకుంది. ఆస్తి పిల్లలకు ఉపయోగ పడుతుందని బావించి మంచి చేయాలన్న ఆశయంతోనే ఆ వృద్ధుడు ప్రాణం మీదకు తెచ్చుకున్నాడు. ఆ వృద్ధుడు చెప్పిన మంచి మాటలు ఆ కసాయి వాడికి చెడుగానే అనిపించాయి. ఆస్తిని, బంగారు నగలకు తనకు చెందకుండా చేస్తాడని అనుమానంతో వృద్ధుడిని పిట్టల్ని కాల్చినట్టు నాటు తుపాకీతో కాల్చి చంపిన ఘటన కొత్తవలస మండలం ముసిరాం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది .ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం..

కొత్తవలస మండలం ముసిరాం గ్రామంలో సిమ్మ అప్పారావు (70) మేన కోడలికి మరో వ్యక్తి సిమ్మ అప్పారావుతో వివాహమైంది. కొంతకాలం తర్వాత ఆమె మృతి చెందింది. ఆమెను భర్త సిమ్మ అప్పారావే చంపేశాడనపి ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో కుటుంబ సభ్యులు అప్పారావుపై కేసు పెట్టలేదు. అయితే భూమి విషయమై ఇద్దరు అప్పారావుల మధ్య వారం రోజుల క్రితం గొడవ జరిగింది. ఆ సమయంలోనే పెద్ద సిమ్మ అప్పారావును చిన్న సిమ్మ అప్పారావు చంపేస్తానని హెచ్చరించాడు. భూమి, నగలు తనకు ఇచ్చేయాలని పెద్ద అప్పారావుపై వత్తిడి తెచ్చాడు. భూమి మాత్రం పిల్లల పేరున రాస్తామని, నగలు మాత్రం ఇచ్చేస్తానని పెద్ద అప్పారావు చెప్పాడు. ఈనేపథ్యంలో మంగళవారం సాయంత్రం కల్లం వద్ద మరోసారి వీరి మధ్యగొడవ జరిగింది. దీంతో తన వద్ద ఉన్న నాటు తుపాకీతో పెద్ద అప్పారావు గుండెపై కాల్చడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు, స్థానికులు కొత్తవలస పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కొత్తవలస పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన అప్పారావు

శాస్త్ర విజ్ఞానం పెంపొందించాలి

ఇన్‌స్పైర్ మనక్ ఉపాధ్యాయుల సమావేశంలో డిఇఒ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రవిజ్ఞానం, చైతన్యాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులకు డిఇఒ యు.మాణిక్యం నాయుడు సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ స్థాయి సైన్స్ టీచర్లకు మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం పిఎస్ఆర్ స్కూల్‌లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ 'శాస్త్రం పట్ల ఆసక్తి కలిగిన ప్రతీ విద్యార్థి తన ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ఆవిష్కరించాలన్నారు. ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేసి శాస్త్ర పరిశోధన పట్ల ఆసక్తిని పెంపొందించాలని అన్నారు. ప్రతి హైస్కూల్ ఐదు ప్రాజెక్టులు, ప్రాథమికోన్నత పాఠశాల నుండి మూడు ప్రాజెక్టులు తప్పనిసరిగా అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇన్‌స్పైర్ పోస్టర్, అపాస్ ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను డిఇఒ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ కె.వెంకట రమణ, జిల్లా సైన్స్ అధికారి టి.రాజేష్, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ జి.సన్యాసి నాయుడు పాల్గొని శాస్త్ర ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరించారు. డిసిఇబి సెక్రటరీ టి.సన్యాసి రాజు, రిసోర్స్ పర్సన్లు ఎ.భాను ప్రసాద్, అరసాడ సురేంద్రనాథ్, ఎస్.ఉమామహేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్‌కు వైసిపి యువజన, విద్యార్థి విభాగం నాయకుల వినతి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వైసిపి యువజన, విద్యార్థి విభాగం నాయకులు వినతి అందజేశారు. నాలుగు రోజుల పాటు విస్తృతంగా నిర్వహించిన సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లలో క్షీణించిన పారిశుధ్యం, నీళ్ల పప్పు, నేలపై నిద్ర, దోమల స్వైర విహారం సర్వ సాధారణం కాగా.. అనేక హాస్టళ్లలో నేటికీ దుప్పట్లు, దోమ తెరలు పంపిణీ చేయలేదని తెలిపారు. మరుగుదొడ్లకు అసలు తలుపులు కూడా లేని దుస్థితి ఉందన్నారు. కనీస మౌలిక వసతులు సైతం లేక విద్యార్థులు అనేక అవస్థలకు గురవుతూ చదువుపై శ్రద్ధ వహించలేక పోతున్నారని తెలిపారు. నిధుల కొరత కారణంగా ఎక్కడా కూడా మెనూ సక్రమంగా అమలు కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే సంక్షేమ హాస్టళ్లపై దృష్టి సారించాలని కోరారు. మెస్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలని, తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని, శిథిలావస్థ భవనాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు కరుమజ్జి సాయి కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు అల్లు అవినాష్, యువజన విభాగం నాయకులు జి. ఈశ్వర్ కౌశిక్ , బమ్మిడి కార్తిక్, రాజాం నియోజకవర్గం అధ్యక్షులు భీమేశ్వరరావు, దీరు యాదవ్, మణికంత, భగవాన్, ప్రవీణ్, నవీన్, భార్గవ్, సురేష్, గౌతం పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

పౌర సేవలు సులభతరానికి వాట్సాప్ గవర్నెన్స్

పౌర మిత్ర అవగాహన ర్యాలీలో కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పౌర సేవలు మరింత సులభతర రీతిలో అందించేందుకు భారతదేశంలోనే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. మనమిత్ర యాప్ ద్వారా సరళమైన, జవాబుదారీతనంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చని ప్రజలకు సూచించారు. మంగళవారం మనమిత్ర యాప్ అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ నుండి గంటస్తంభం వరకు, కోడి రామ్మూర్తి వ్యాయామశాల వ్యాయామశాల వరకు ర్యాలీ చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ తో మనమిత్ర యాప్ ద్వారా సులభతర రీతిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 95523 00009 కూడా ఏర్పాటు చేసిందన్నారు. ఈ నెంబర్ కు వాట్సాప్ లో హాయ్ అనే మెసేజ్ పెట్టినట్లయితే ప్రభుత్వ పరంగా ప్రజలకు అందిస్తున్న సేవలు, ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు మనమిత్ర యాప్ గూర్చి అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ఎఎన్ఎంకు సీమంతం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎస్.భాగ్యరేఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను, తరచూ ఎదురయ్యే అనారోగ్య సమస్యల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు. ఈనెల 12న జరగనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా, రెల్లివలస ఉప ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఎఎన్ఎం ఉమాదేవికి సంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. డిప్యూటీ హెచ్ఇఒ శివ, ఇఒ రమణమూర్తి, హెచ్ఎస్ వర్మ, హెచ్‌వి లలిత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల కొరత రాకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం కోట



జిల్లాలో ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల లభ్యత, నిల్వలు, పంపిణీపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జిల్లా కల్లెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లు, జిల్లా వ్యవసాయ అధికారులు, డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్క్‌ఫెడ్, జిల్లా సహకార అధికారులతో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష సమావేశం జరిగింది. వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారులకు కేటాయింపులు తగ్గించి, రైతు సేవా కేంద్రాలకు ఎరువుల కేటాయింపు పెంచాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎక్కడ యూరియా అవసరం ఉందో గమనించి అక్కడి రైతుసేవా కేంద్రాలకు మాత్రమే యూరియా పంపాలని అన్నారు. ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు అమ్మకుండా, ఇతరాలు యూరియా తో లింక్ చెయ్యకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎప్పటికప్పుడు ఎరువుల నిల్వలను సమీక్ష చేసుకుంటూ, పంటల సరళిని బట్టి ముందుగా ఇండెంట్ పెట్టాలని అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల నిల్వల స్థితి, డిమాండ్, సరఫరా తదితర అంశాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్ 2025 సీజన్‌కు కావలసిన ఎరువుల సరఫరాను సమర్ధ వంతంగా నిర్వహించేం దుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ ఏడాది వర్షాలు ముందుగానే రావడం వల్ల సాగు వేగంగా సాగుతోందని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌తో పోల్చితే ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం స్పష్టంగా పెరిగిందన్నారు. ఈనెల 31 నాటికి సుమారు 95,660 హెక్టార్లకు చేరనున్నదని అంచనా వేసినట్లు చెప్పారు. పెరిగిన సాగు ప్రగతిని దష్టిలో ఉంచుకుని, ఈనెలలో యూరియా 10వేల మెట్రిక్ టన్నులు, డిఎపి 2,500 మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో, జిల్లాకు తక్షణంగా అవసరమైన యూరియా అందించేందుకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకునికి లేఖ పంపినట్లు కలెక్టర్ వివరించారు.

మోసాలకు పాల్పడే ఏజెన్సీల పట్ల అప్రమత్తం

ఎస్‌పి వకుల్ జిందల్

ప్రజాశక్తి- కంటోన్మెంట్

డిప్లమా, ఇంజనీరింగ్, డిగ్రీ గ్రాడ్యుయేట్లను లక్ష్యంగా చేసుకొని విదేశాల్లో ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని నమ్మించి మోసాలకు పాల్పడే ముఠాలు, ప్రైవేటు సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిరుద్యోగ యువతకు, ప్రజలకు ఎస్‌పి వకుల్‌జిందల్ పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మించి, మోసాలకు పాల్పడే ఏజన్సీలు, ముఠాలు పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల కాలంలో నిరుద్యోగులకు విదేశాల్లో ఉపాధి కల్పిస్తామని, లక్షల్లో జీతాలు చెల్లిస్తామని, ఆశావహుల నుండి పెద్ద మొత్తంలో నగదు తీసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లుగా కొన్ని సంఘటనలు ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో వెలుగు చూశాయన్నారు. యువత ఆసక్తిని గమనించి కొన్ని ఏజెన్సీలు, ముఠాలకు సంబంధించిన వ్యక్తులు నిరుద్యోగులను ఆకర్షించేందుకు కొన్ని సందేశాలను పంపి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని నమ్మిస్తారన్నారు. ఆసక్తి కనబర్చిన యువతకు కొన్ని కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించి, ఆసక్తి, చదువుతో సంబంధం లేని ఉద్యోగాల్లో నియమించి, వారితో సైబరు నేరాలు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను చేయిస్తారన్నారు. ఇలాంటి ప్రైవేటు ఏజన్సీలు, సంస్థల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.



మృతి చెందిన పోలీసు కుటుంబానికి 'చేయూత'

జిల్లా పోలీసుశాఖ ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబులుగా పని చేసి, ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందిన నర్సింహ పట్నాయక్ కుటుంబానికి 'చేయూత'ను అందించేందుకు జిల్లా పోలీసుశాఖలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది అందించిన రూ.1,48,600 చెక్కును అతని సతీమణి స్వర్ణలత పట్నాయక్‌కు ఎస్‌పి వకుల్‌జిందల్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత నగదును పోగుచేసి, వారి కుటుంబాలకు 'చేయూత'గా అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి పి.సౌమ్యలత, ఎఒ పి.శ్రీనివాసరావు, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగు 47శాతం పూర్తి

- గతేడాదికన్నా 11శాతం ఎక్కువే
- అత్యధికంగా వరి నాట్లు 40.47శాతం
- 24,310 ఎకరాల్లో మొక్కజొన్న, 9,842 ఎకరాల్లో నువ్వులు
- మందకొడిగా చెరకు సాగు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఏడాది తొలి నుంచీ వర్షాలు అనుకూలించడంతో చెరకు మినహా మిగిలిన పంటలన్నీ ఆశాజనకంగా ఉన్నాయి. మొత్తం 16 పంటలు కలిపి 47శాతం వరకు సాగయ్యాయి. గతేడాదితో పోలిస్తే 11శాతం సాగు పెరిగింది. అత్యధికంగా 40.47శాతం వరి నాట్లు పడ్డాయి. మొక్కజొన్న సాగు 79శాతం, పత్తి 78శాతం, నువ్వులు 70శాతం సాగులోకి వచ్చినట్టు లెక్కలు నమోదయ్యాయి. చెరకు మాత్రం సాగుశాతం మాత్రం 48శాతం గా కనిపిస్తోంది.

జిల్లాలో పెద్దగా సాగునీటి వనరులు లేవు. ఒకే ఒక్క తోటపల్లి ప్రాజెక్టు మిగులు పనులు పూర్తికాకపోవడంతో 84వేల ఎకరాలకు మించి సాగునీరు అందడం లేదు. ఆండ్ర, తాటిపూడి తదితర జలాశయాల కింద కూడా చివరి ఆయుకట్టు వరకు సాగునీరు అందే పరిస్థితి లేదు. దీంతో, ఇప్పటికీ జిల్లాలో వ్యవసాయం వర్షాధారంగానే సాగవుతోంది. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవడంతో ఖరీఫ్ పంటల సాగు సకాలంలోనే ప్రారంభవమైంది. జిల్లాలో ప్రధానమైన వరి సాగుకు జూన్‌లోనే నారు మడులు అదును చేసి, జులై రెండో వారం నాటికే నారు పోత పూర్తయ్యింది. లోతట్టు ప్రాంతాలు, సాగునీటి వనరులు ఉన్నచోట 15రోజుల క్రితమే వరినాట్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది వరి సాధారణ విస్తీర్ణం 2,28,035 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 92,897 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. గత ఏడాది ఇదే సమయానికి 68,560 ఎకరాల్లో




మాత్రమే నాట్లు పడ్డాయి. రెండవ ప్రాధాన్యత పంటగా ఉన్న మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 30,965 ఎకరాలు కాగా, ఇప్పటి వరకు 24,310 ఎకరాల్లో సాగైంది. గత ఏడాది ఇదే సమయానికి 17,397 ఎకరాల్లో మాత్రమే సాగైంది. నువ్వుల సాగు కూడా గతంతో పోలిస్తే ముమ్మరంగానే సాగవుతోంది. సాధారణ విస్తీర్ణం 13,962 ఎకరాలు కాగా, గత ఏడాది మొత్తంగా 8,517 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది ఇప్పటికే 9,842 ఎకరాల్లో సాగైంది. ఈ సమయానికి గతతేడాది కేవలం 8,312 ఎకరాల్లో మాత్రమే సాగు నమోదైంది. పత్తి సాగు విస్తీర్ణం 5,355 ఎకరాలు కాగా సాగు విస్తీర్ణం ప్రస్తుతం 4,157 ఎకరాలు (78శాతం) సాగైంది. చెరకు సాగుమాత్రం మందకొండగా కనిపిస్తోంది. సాధారణ విస్తీర్ణం 11,800 ఎకరాలకుగాను ఇప్పటి వరకు కేవలం 5,695 ఎకరాల్లో (48) మాత్రమే సాగైంది. గతేడాది ఈ సమయానికి 5,747 (77శాతం) సాగు ఉండేది. ఇటు భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని తెరిపించకపోవడం, అటు లచ్చయ్యపేట సుగర్స్ ఫ్యాక్టరీ పూర్తిగా మూతపడిపోవడంతోపాటు ఉన్న ఒక్కగానొక్క సంకలి ఫ్యాక్టరీ నుంచి కూడా రైతులకు తగిన భరోసా కల్పించకపోవడంతో సాగుకు రైతులు ఒకింత వెనుకాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మినుములు, పెసలు, వేరుశనగ తదితర అపరాల సాగు కూడా నత్తనడకన సాగుతోంది.

భారత పౌరసత్వ చట్టాన్ని వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న జాతీయ పౌరసత్వ చట్టాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని సిపిఐ (ఎంఎల్) మాజీ నాయకులు బి.శంకర్రావు అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యాన సభ జరిగింది. గతంలో సిపిఐ (ఎంఎల్) లో పనిచేసిన బి.శంకర్రావు, ఎం.అప్పలరాజు, బి.గిరిప్రసాదు తదితర 50 మంది కార్మిక, వివిధ ప్రజా సంఘాల నాయకులు సిపిఐ (ఎంఎల్) లిబరేషన్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారావు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి తన ఫాసిస్ట్ ఎజెండాను దేశంపై రుద్దుతుందని, అస్సాంలో చేసిన పౌరసత్వ చట్టాన్ని దేశమంతా దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగమే బీహార్‌లో ఎన్నికలు దగ్గరికి వచ్చిన తర్వాత ఓటరు జాబితా రివిజన్ పేరిట ప్రతిపక్షాలకు చెందిన 64 లక్షల మందిని తీసివేసిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆధార కార్డు, రేషన్ కార్డు ఓటరు గుర్తింపు కార్డు ప్రమాణికం కాదని చెప్పడం రాజ్యాంగం సంస్థలను విచ్ఛిన్నం చేయడమేనని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేదంటే ప్రజా ఉద్యమాలే శరణ్యమని తెలిపారు. అనంతరం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు అయ్యింది. కార్యదర్శిగా బెహరా శంకరరావు, మద్ది అప్పలరాజు, బెహరా గిరిప్రసాద్, గురజాపు సత్యారావు, మద్ది పైడ్రాజు, తదితరులు ఎన్నికయ్యారు.



అభివాదం చేస్తున్న సిపిఐఎంఎల్ నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

ఉపాధి పనులపై శిక్షణ

ప్రజాశక్తి - మెంటాడ

మండల కేంద్రంలో మంగళవారం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. రాబోవు రోజులలో ఉపాధి పనులు ఏ విధంగా చేపట్టాలి, ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్‌లో ఏ విధంగా హాజరు వేయాలి, ఫొటోస్ ఏ విధంగా తీయాలి అనే దానిపై ఈసీ విక్రమ్, టిఎ సతీష్, ఎపిఒ గౌరి నాయుడులు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో భవన, ఎన్ఎమ్ఎమ్ఎస్, సెక్యూర్, యుక్తధార, ఎంబుక్‌డి రూల్స్ పై వివరంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చిన్నప్పయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

60 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - వేపాడ

వల్లంపూడికి చెందిన శనపతి అప్పారావు, ముత్యమ్మ దంపతులు వారి పిల్లలు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. మొత్తం 60 మంది పిల్లలకు తమ సొంత నిధులతో మూడు నోట్ బుక్స్, ఒక కథల పుస్తకం, ఒక ఎక్కాల పుస్తకం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెంపూడి వెంకునాయుడు, సేనాపతి అప్పారావు కుటుంబ సభ్యులు సేనాపతి వెంకటరావు, రమ, రమేష్, మహాలక్ష్మి, తాడి శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

అందుబాటులో పశుగ్రాస విత్తనాలు

ప్రజాశక్తి - వేపాడ

పాడి రైతులకు ప్రభుత్వం 75శాతం సబ్సిడీతో ఇస్తోందని పశు గ్రాస విత్తనాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మండలానికి 300కేజీలు 1500 కిలోలు గడ్డి విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయనుంది. ఒక్కొక్క కిట్ 5 కేజీలు కాగా దాని పూర్తి ఖరీదు రూ.460 అయితే సబ్సిడీ 75 శాతం అంటూ రూ. 345 పోనూ రైతు రూ. 115 చెల్లించి పశుగ్రాస విత్తనాలు తీసుకోవచ్చును. మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలోనూ ఈ పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలోని పశుసంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించాల్సి ఉంది.

కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు

ప్రజాశక్తి - బొబ్బిలి

కష్టపడి పని చేసిన వారికి మంచి గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు రాజా అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం ఎఎంసి నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో బేబీనాయన మాట్లాడుతూ టిడిపి కోసం పని చేసిన వారికి మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే నర్సుపల్లి వెంకటనాయుడుకి ఎఎంసి చైర్మన్ పదవి వచ్చిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేసిన వారికి పదవులు వస్తాయన్నారు. బుడా చైర్మన్ తెంటు రాజా మాట్లాడుతూ తన తండ్రి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి నర్సుపల్లి వెంకటనాయుడు టిడిపిలోనే పని చేస్తున్నాడని, ఏ పని అప్పగించినా చేస్తాడని చెప్పారు. రైతులు కోసం పని చేస్తానని నూతన చైర్మన్ వెంకటనాయుడు, డైరెక్టర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, మార్కెట్ కమిటీ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపిలు ఉన్నారా? లేరా?

ధర్నాలో జిందాల్ నిర్వాసితులు

ప్రజాశక్తి - శృంగవరపుకోట

జిందాల్ కోసం భూములు కోల్పోయిన రైతులు ఏడు వారాలుగా నిరసన తెలుపుతున్నా ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ నిర్వాసితుల గోడు వైపు కన్నెత్తి చూడకపోవడంతో తమ నియోజకవర్గానికి ప్రజాప్రతినిధులు ఉన్నారా లేరాని ఆవేదన వ్యక్తం చేస్తూ బ్యానర్‌ను ప్రదర్శించారు. బొడ్డవరలో మంగళవారం జరిగిన ఆందోళనలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్ల జగన్ మాట్లాడుతూ 2006–2008 సమయంలో బొడ్డవర చుట్టూ ఉన్న మొత్తం గిరిజన రైతులకు ఇచ్చిన డి పట్టా భూమిని జిందాల్ కంపెనీ రైతులకు మోసపూరిత హామీలిచ్చి స్వాధీనపరుచుకుందని ఆ మొత్తం భూములు లాక్కున్నారన్నారు. ఇన్ని రోజులుగా పోరాటం చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎంపీ శ్రీభరత్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీలు యాజమాన్యంపై చర్యలు తీసుకునేందుకు నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

ప్రజాశక్తి–చీపురుపల్లి

సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీషలు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం కారణంగా గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. డోర్ టు డోర్ పర్యవేక్షణ జరిపి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పారిశుధ్యంతో పాటు కాలువలు పరిశుభ్రత వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు విష జ్వరాలు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ఐ.సురేష్, వైసిపి జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, కర్లాం, కోనూరు పిహెచ్‌సిల మెడికల్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

మగ్గం వర్క్‌పై శిక్షణ

ప్రజాశక్తి - గంట్యాడ

మండలంలోని కొటారుబిల్లి సచివాలయంలో మంగళవారం మగ్గం వర్క్‌పై శిక్షణ ప్రారంభమైంది. నెల రోజుల పాటు ఇవ్వనున్న శిక్షణను ఎపిఎం సులోచనా దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలోపు మహిళా సంఘంలో ఉన్న మహిళలకు 35 మందికి శిక్షణను ఇస్తున్నామన్నారు. ఎస్‌బిఐఆర్‌సెటిఐ సౌజన్యంతో ఏర్పాటు చేశామని, ప్రభుత్వం అందించిన ప్రతి పథకాన్ని ఎస్‌హెచ్‌జి మహిళలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఆర్‌సెటి డైరెక్టర్, కోఆర్డినేటర్ పద్మ, సిబ్బంది పద్మ, సీసీలు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ఓపెన్

వేపాడ: అన్నదాత సుఖీభవ డబ్బులు పడని వారు సచివాలయానికి వెళ్లి గ్రీవెన్స్ పెట్టుకోవాలని ఎ.ఎంఎస్‌ఓ. స్వాతి కుమార్ తెలిపారు. రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, వన్‌బి జిరాక్స్, ఫోన్‌నెంబరు నమోదు చేసుకుని గ్రీవెన్స్‌లో ఇవ్వాలన్నారు.

రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో గ్రామీణ ప్రాంతాల రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గతనెల 28వ తేదీన అమరావతిలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కేసీలో సామాజిక కార్యకర్త అప్పారావు ఇచ్చిన దరఖాస్తుపై జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. ఈ మేరకు మండలంలో పలు రోడ్లను బాగు చేసేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్అండ్‌బి జెఇ స్వామి, పిఆర్ సచివాలయ అసిస్టెంట్ ఇంజినీర్ రోడ్లను పరిశీలించారు.

ఎన్‌డబ్ల్యుపి షెడ్ పరిశీలన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని సోంపురం ఎన్‌డబ్ల్యుపి షెడ్‌ను మంగళవారం ఇంచార్జి ఎంపిడిఒ రవికుమార్ పరిశీలించారు. చెత్తను పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు గ్రీన్ అంబాసిడర్‌లతో తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా విభజించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా తగు చర్యలు తీసుకున్నందుకు అభినందనలు తెలిపారు.

9న చదరంగం జిల్లా స్థాయి పోటీలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

శ్రీ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న నగరంలోని గుంటూరు సుజాత కాలేజీలో రాపిడ్, బ్లిట్జ్ చదరంగం జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు బి.పి రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాపిడ్ పోటీలకు ఇద్దరిని, బ్లిట్జ్‌లో ఇద్దరిని ఎంపిక చేస్తామని తెలిపారు. వివరాలకు 8520886564 నెంబరును సంప్రదించాలని కోరారు.

ఆక్రమణ స్థలం సర్వే

విజయనగరంకోట: విజయనగరం మండలం బియ్యాలపేటలో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆక్రమిత స్థలాన్ని తహశీల్దార్ ఎస్.కూర్మనాథరావు, ఎంపిడిఒ జి.వెంకటరావు మంగళవారం సర్వే చేపట్టారు. గ్రామ కంఠంలో నాలుగు సెంట్ల స్థలంలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను తొలగించి సైరాడ నరసింహారావు అనే వ్యక్తి ఆక్రమించినట్లు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు సర్వే చేశారు. స్థలాన్ని పరిశీలించి ఆక్రమ దారులు చేపడుతున్న పనులను నిలుపుదల చేయాలని తెలిపారు. వారి వెంట ఆర్ఐ సుదీర్ వర్మ రాజు, పంచాయతీ సెక్రెటరీ వి.రవికుమార్, వీఆర్ఓ ఎ. లక్ష్మణరావు పాల్గొన్నారు.

జాబ్‌చార్ట్ అమలు చేయాలి

ప్రజాశక్తి- రాజాం

ఆశా కార్యకర్తలకు జాబ్ షార్ట్ అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు. పొగిరి పిహెచ్‌సిలో మంగళవారం ఆశా డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 17న ఆదివారం బొబ్బిలిలో లోకబందు రెసిడెన్సీలో జరుగు ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎం.త్రినాధ్‌తో కలిసి జగన్మోహన్‌రావు, సుధారాణి మాట్లాడుతూ ఆశాలతో 24 గంటలూ పని చేయించుకుని కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు జాబ్ సార్ట్‌లో ఉన్న పనులతో పాటు అన్ని రకాల పనులు ఆశాలతో చేయిస్తున్నారని, జాబ్ సార్ట్‌లో ఉన్న పనులు మాత్రమే చేయాలనే డిఎంహెచ్‌ఒ ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 2024 డిసెంబర్ 12,13 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో 36 గంటల సామూహిక దీక్షలు చేపట్టామని, చలో విజయవాడ నిర్వహిస్తే అప్పటి ప్రభుత్వం వేతనాల పెంపుతో పాటు సెలవులు, పనిభారం, రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని, నాడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి పెద్దలు మీ సమస్యలు న్యాయమైనవి తాము అధికారంలోకి వస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా సమస్యలను పరిష్కరించలేదన్నారు. బొబ్బిలిలో జరగనున్న సభకు ప్రతి యుపిహెచ్‌ఇ నుంచి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయంతం చేయాలని కోరారు. అనంతరం బుచ్చంపేట, బొద్దాంలో జరిగిన ఆశడేలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జగన్మోహన్‌రావు, బూరాడ, రేగిడి అరసాడ, వంగర పిహెచ్‌సిల్లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుధారాణి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.త్రినాధ్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఆశా కార్యకర్తలు, నాయకులు

ఆసుపత్రిలో ప్రసవాలు పెంచాలి

ప్రజాశక్తి- గంట్యాడ

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు పెంచాలని డిఎంఅండ్ హెచ్ఒ జీవనరాణి అన్నారు. మంగళవారం పెద్దమజ్జి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈహెచ్‌ఆర్‌ను పెంచాలన్నారు. ఆశాడే సమావేశాన్ని సందర్శించి ప్రతి ఒక్కరికీ సరైన వైద్యం అందించాలని సూచించారు. గ్రామాలలో గర్భిణులపై దృష్టి పెట్టి సరైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించడానికి కృషి చేయాలన్నారు. రానున్నది వర్షాకాలమని, ప్రతి గ్రామంలోని ప్రజలకు ఎటువంటి రోగాలు సంభవించకుండా చేయవలసిన బాధ్యత ఆశాలపై ఉందన్నారు. డీకేపర్తికి సంబంధించిన గిరిజన గ్రామాలలోనీ గిరిజనులకు సరైన వైద్యం అందించాలన్నారు. ఈగలు, దోమలు లేకుండా స్ప్రే చేయించి వారిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లవి, ఇఒ రాజు, సీసీలు అనిల్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - నెల్లిమర్ల

తల్లిపాలతో బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజినీ అన్నారు. మంగళవారం నగర పంచాయతీ 5వ సచివాలయం పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ బంగారు సరోజినీ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలతో పిల్లలకు ఆరోగ్యమన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టాలని, తల్లి పాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉండి తల్లిబిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఇస్తుందని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బూర సుజాత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.త్రినాధమ్మ, అంగన్వాడీ టీచర్లు పి.మంగలక్ష్మి, చిట్టి తల్లి, దుర్గా భవాని, జగదాంబ, పుష్ప, మహాలక్ష్మి, దివ్య కుమారి పాల్గొన్నారు.

గంట్యాడ: తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల తల్లీబిడ్డలకు మధ్య ఆప్యాయత పెరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఒ ఉమాభారతి అన్నారు. మంగళవారం బుడతనాపల్లి సచివాలయంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు వల్ల బిడ్డకు ఇమ్యూనిటీ పెరగడమే కాకుండా పోషక విలువలు బిడ్డకు తగిన మోతాదులో అందుతాయన్నారు. శ్వాసకోస వ్యాధులు విరోచనాలు కంటికి సంబంధించిన వ్యాధులు సంభవించవన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వమించి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, గ్రామ సర్పంచ్ వాణి సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: సీమంతాలు చేస్తున్న చైర్‌పర్సన్ సరోజినీ

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి- బొండపల్లి

మండలంలోని ముద్దూరులో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మల్లికార్జునరావు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. వరి నారు మడి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, పద్ధతులపై పలు సూచనలు చేశారు. ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయకులు ఎం. గౌరీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: రైతులు పంటల బీమా నమోదు చేసుకువాలని ఎఒ పి.శ్రీలక్ష్మి కోరారు. మంగళవారం ఆమె జరజాపుపేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ బీమా చేయించుకోవడం వల్ల రైతులకు నష్ట సమయంలో పరిహారం అందే అవకావం ఉందన్నారు. వరిపంట ఎకరానికి 200 రూపాయలు చెల్లించి ఈనెల 15లోగా, మొక్కజొన్న పంట ఎకరానికి 165 రూపాయలు ఈ నెల 14లోగా బీమా నమోదు చేసుకువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి : ఖరీఫ్ పంటలలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి పి.నిర్మల, కె.గోవిందమ్మ అన్నారు. మంగళవారం చాటాయివలసలో ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఖరీఫ్ పంటలలో చేపట్టివలిసిన మేలైన యాజమాన్య పద్ధతులపై, ఖరీఫ్ -పిఎం ఆర్కెవీవై -2025 పథకంలో భాగంగా రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారుమడులు యాజమాన్యం పద్ధతులు ఊభాలు చేస్తే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంకు సర్పంచ్ గరుడ సింహాచలం, ఎఇఒ విజయలక్ష్మి, జి. సింహాచలం, వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

'ఎంపిడిఒ రాజకీయాలు మానుకోవాలి'

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఎంపిడిఒ ఉద్యోగం చేయాలి కానీ రాజకీయాలు కాదని మూల బొడ్డవర గ్రామ సర్పంచ్ దేవాపురపు బీమ ఆరోపించారు. బొడ్డవర పంచాయతీ కార్యాలయంలో ఆమె గిరిజనులతో కలసి మంగళవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక గ్రామ ప్రథమ పౌరురాలు అయిన పంచాయతీ సర్పంచ్‌గా పనిచేస్తున్న తనకు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా తన పంచాయతీలో కొత్తగా మంజూరైన 12 పింఛన్లు గ్రామ కార్యదర్శి, ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలతో కలిసి పంపిణీ చేయడం సిగ్గుచేటన్నారు. గిరిజన సర్పంచ్ అయిన తనను ఉద్దేశపూర్వకంగా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎంపిడిఒకు ఈ విషయాన్ని తెలియ పరచినప్పటికీ ఆయన స్పందించకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుపై సోమవారం జిల్లా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో ఫిర్యాదు చేశామని చెప్పారు. తమ పంచాయతీకి చెందిన కొంతమంది పెద్ద మనుషులు వేరువేరు గ్రూపుల్లో తాను ఆరు నెలలుగా కనిపించలేదని ఆచూకీ చెప్పిన వాళ్ళకి బహుమతి ఇస్తానంటూ వ్యంగ్య ప్రచారాలు చేయటం సరికాదన్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో ఇబ్బంది పడుతున్న తాను విశాఖకు వైద్యం నిమిత్తం వెళుతున్నట్టు పంచాయతీలో ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. ఉద్దేశ పూర్వకంగా రాజకీయాలు చేస్తున్న గ్రామ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకుని మూలబొడ్డవర పంచాయతీకి శాశ్వత పంచాయతీ కార్యదర్శి నియామకం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘ నేత జె.గౌరీషు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ పరిధిలోని పలు శివారు గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుతో వైసిపిలో భయం

ప్రజాశక్తి- చీపురుపల్లి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ప్రజలకు ఎక్కడ దూరమైపోతారేమోనని వైసిపి నాయకుల్లో భయం పుట్టుకొస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు, డిసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదిలోనే సుపరిపాలన అందిస్తుంటే తట్టుకోలేని వైసిపి నాయకులు ప్రజల్లో లేని పోనీ భ్రమలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ 1000 రూపాయలు పెంపుదల చేయడంతో బాటు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలో రైతు సేవా కేంద్రాలు ద్వారా 5399.96 మెట్రిక్ టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్) లు ద్వారా 1620.72 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా చేసినట్లు చెప్పారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాలు ద్వారా 1551 మెట్రిక్ టన్నులు, పిఎసిఎస్‌లు ద్వారా 927 మెట్రిక్ టన్నుల డిఎపి పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. అసలు వైసిపి ప్రభుత్వంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.200 చెల్లించాల్సివున్నప్పటికీ చెల్లించకుండా జగన్మోహన్ రెడ్డి ముఖం చాటేశారని, ఇదే విషయాన్ని పార్లమెంట్‌లో సాక్షాత్తు కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడించారని నాగార్జున గుర్తు చేశారు. రైతులపై అప్పుడులేని ప్రేమ ఇప్పుడెలా వచ్చిందని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ముందుగానే అధికారులను అప్రమత్తం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు ఎరువులు వినియోగం తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయం సాగుకు తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తోందని తెలిపారు.

కిమిడి నాగార్జున

హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం

విజయనగరంకోట: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళ వారం మండలంలోని పినవేమలి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను ఏవిధంగా అమలు జరుగుతున్నాయి, రానున్న రోజుల్లో మరింత రూపురేఖలు మార్చుకోవడం ఎలా అనే విషయాలను ప్రజలకు తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ నిధులు ఇప్పటికే ప్రభుత్వం జమ చేసిందన్నారు. అనంతరం జొన్నవలసలో పర్యటించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, ఎంపిటిసిలు రాజేష్ బాబు, వేచలపు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కనకల రాంబాబు, సైలాడ గోవిందరావు, మజ్జి రాజు, ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, గంట్రెటి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సిటియు వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం 7వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయానికి సంబంధించిన గత విజయాలు, ప్రస్తుత అభివృద్ధి, భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు. అధ్యాపకులు, పరిపాలన సిబ్బంది కృషిని కొనియాడారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా విశ్వవిద్యాలయానికి సంబంధించిన గణాంకాలను ప్రస్తావిస్తూ, ఇతర మౌలిక వసతులతో కూడిన శాశ్వత క్యాంపస్‌కు విద్యార్థులు త్వరలోనే తరలించబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన భువనేశ్వర్‌కు చెందిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మాజీ అధ్యాపకులు డాక్టర్ అభిరాం బిస్వాల్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పరిరక్షణ, మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న మార్గదర్శక సూత్రాలు, అభిప్రాయాలు వెల్లడించారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ బొంతు కోటయ్య సమన్వయ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శరత్చంద్ర బాబు, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ దీపక్ మోహన్ రావు షిండే, లైబ్రేరియన్ శంకర్ రెడ్డి కొల్లే, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపనలేనా! పనులు ప్రారంభించరా?

ప్రజాశక్తి- శృంగవరపుకోట

మండలంలోని బొడ్డవర జంక్షన్ నుంచి చిట్టెంపాడు వరకు ఉన్న రోడ్డును తక్షణం పునర్నిర్మాణం చేయాలని కోరుతూ పలువురు గిరిజనులు మంగళవారం బొడ్డవర నుంచి చిట్టెంపాడు వెళ్లే రహదారిలో బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు గౌరీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారీ నాయకులు వచ్చి ఈ రోడ్డుకు నిధులు మంజూరయ్యాయి అని చెప్పి కొబ్బరికాయలు కొట్టడం జరుగుతుంది కానీ నేటికీ పనులు ప్రారంభించలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బొడ్డవర నుండి చిట్టెంపాడుకు సుమారు రూ.11 కోట్లతో రోడ్డు మంజూరైందని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారని గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న కడుబండి శ్రీనివాసరావు కూడా ఈ రోడ్డు మంజూరైందని చెప్పి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారని ప్రభుత్వాలు మారుతున్న ప్రతిసారి ప్రజాప్రతినిధులు వచ్చి కొబ్బరికాయలు కొట్టడం మిగులు తుంది తప్ప రోడ్డు పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డవర సర్పంచ్ మేన, గిరిశిఖర గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నెల్లిమర్ల: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఎపి జిఇఎ నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షులు పి. వీరన్న దొర డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వీరన్న దొర మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన రూ.25వేలు డిఎ, ఎస్ఎల్ బకాయిలు, పిఆర్‌సి కమిషన్ నియామకం, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులు చక్రవర్తి, యుటిఎఫ్ కార్యదర్శి త్రినాధ్, ఎంఇఒలు యుఎస్ఎన్ మూర్తి, జ్ఞానశంకర్, ఎస్‌టిఒ వాసుదేవరావు, పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : తమ డిమాండ్ల సాధనకు పోరాటం తప్పదని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం పేరిట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంది వెంకటరమణ, బాలభాస్కరరావు మాట్లాడుతూ పిఆర్‌సి, డిఎ బకాయిల సాధనకు ప్రభుత్వంతో పోరాటంలో భాగంగా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.

మహిళల రక్షణ కోసమే శక్తి టీమ్

శృంగవరపుకోట: మహిళల రక్షణ కోసమే శక్తి టీమ్స్ పనిచేస్తాయని ఎస్.కోట అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ నారాయణమూర్తి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల విద్యాశాఖ అధికారి నర్సింగరావుతో కలిసి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 55 మంది టీచర్లతో శక్తి టీమ్ విధులను గురించి శక్తి వారియర్స్ బృందాలను ఏర్పరిచి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో ప్రతి క్లాస్ నుంచి ఐదుగురు బాలికలు, ఇంఛార్జి టీచర్‌తో 50 శక్తి వారియర్ టీమ్స్‌ని ఏర్పాటు చేసి సదరు టీమ్‌లో మహిళా పోలీసులు కూడా భాగస్వాములుగా ఉండాలన్నారు. మహిళలకు, ఆడపిల్లలకు భౌతికంగానే కాకుండా సోషల్ మీడియా ద్వారా వేధింపులకు గురయ్యే విషయాలను శక్తి వారియర్స్ ద్వారా శక్తి టీమ్స్‌కి తెలియపరచాలన్నారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం పోలీసు విభాగం శక్తి పేరుతో ఒక వాట్సాప్ నెంబర్‌ను 7993485111 అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ నెంబర్‌ను వినియోగించుకోవాలన్నారు.

ఆశావర్కర్స్ యూనియన్ ఎన్నిక

ప్రజాశక్తి- కంటోన్మెంట్

రాకోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గా కె వెంకటలక్ష్మీ , బి.సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఆశా డే లో భాగంగా 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పిలుపులతో పాటు స్థానిక సమస్యలపై ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. ఆగస్టు 17న బొబ్బిలిలో జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్, లేబర్ హాలీడేస్, పండగ సెలవులు, క్యాజువల్ లీవులు, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ తో పాటు పది లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సమస్యలపై జర్నలిస్టుల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యాన జర్నలిస్టులు మంగళవారం కలెక్టరేట్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ ,భీమా భద్రత, వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ అంబేద్కర్‌కు, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మికి వినతి అందజేశారు. ధర్నాలో యూనియన్ నాయకులు శివ, రాజు, శేషగిరి, పి.అప్పారావు, పాత్రో తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో యువకుడు అరెస్ట్

ప్రజాశక్తి - కంటోన్మెంట్

విజయనగరం మండలం పడాలపేట గ్రామానికి చెందిన పిన్నింటి తేజేశ్వర్‌ను యువకుడు గంజాయి అక్రమ రవాణా కేసులో అరెస్ట్ చేసినట్లు విజయనగరం రూరల్ ఎస్ఐ వి.అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం తేజశ్వర్ సిఆర్ నగర్ జంక్షన్‌లో కేజీ 160 గ్రాముల గంజాయితో ఉండగా అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు

ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనదని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. మంగళవారం ప్రైవేట్ హోటల్ లో జరిగిన పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆమె అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఏర్పాటు అయిన సంఘం, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రావణి ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న లలిత బియ్యం అధినేత మట్టే శ్రీనివాస్ సంఘం బలోపేతం చేయడానికి, సమాజ సేవాకార్యక్రమాలకు రూ.2లక్షలు విరాళం ప్రకటించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షునిగా రవ్వా శ్రీనివాస్, కార్యదర్శిగా కాపుగంటి రవి, కోశాధికారిగా ఆరిశెట్టి వేణుగోపాల్ చే ప్రముఖ న్యాయవాది బొడ్డు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ సురేష్ బాబు, పూర్వ అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బొబ్బిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు వారి దివ్యసముఖమునకు
EP 15/2020 IN O.S.18/2018

బిట్వీన్ :
రెడ్డి గారి ....పిటిషనరు/డి. హెచ్.ఆర్
ఎండ్:
పోట్నూరు కిశోర్ ......రెస్పాండెంటు/జె.డి.ఆర్
To,
పొట్నూరు కిశోర్ తండ్రి లేటు ప్రకాశం, వయస్సు 49 సం॥లు, టి.ఆర్.కోలని, బొబ్బిలి, విజయనగరం జిల్లా. ప్రస్తుతం టీచరు, గోపవరం, నిడదవోలు (MD), West Godavari Dist.

పై నెంబరు అమలులో యిందలి జె.డి.ఆర్ పై సొమ్ము రాబట్టే నిమిత్తం జీతం జప్తు చేయు నిమిత్తం అమలు దాఖలు చేసియున్నాము. సదరు అమలు వాయిదా **తేది.07-08-2025**కి కోర్టువారు వాయిదా వేసి యున్నారు. కావున సదరు వాయిదా దినం **ఉదయం 10.30 గం॥**లకు పైన తెలిపిన కోర్టు నందు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు అయి, ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు సదరు వాజ్యమును తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)

కండాపు ప్రసాదరావు
డి. హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్
బొబ్బిలి
బొబ్బిలి
తేది: 05-08-2025

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL (Spl.Mobile) JUDGE AT VIZIANAGARAM.
O.S.No. 232/ 2022

Between:-
M/s. Syndicate Bank, merged in Canara Bank, Ring Road Branch, Vizianagaram represented by its Manager ....Plaintiff
And
Smt.Nerella Girija vardhani. .....Defendant

SUIT NOTICE

To
Smt.Nerella Girija vardhani, W/o.Nerella Sudhakar, Hindu, aged about 53 years, residing in Flat No.G-1, Padmavathi Nagar, near MPPE School, K.L.Puram, Vizianagaram and Business at Sai Amaravathi Grand, near Collector Office, Cantonment Vizianagaram, Vizianagaram District

Whereas the Honourable Court ordered suit notices to the defendant through paper publication and directed them to appear before the above mentioned Honourable Court in the above suit on **25-08-2025 at 10.30 AM.,** in person or through an Advocate and submit objections if any and to file written statement within 30 days. Failing which the Honourable Court will proceed according to law in the above suit.

K.Kameswara Rao,
Advocate,
Kurellavari Street, Kottapeta,
Vizianagaram-535002
Cell No.9440343341

In the Honourable Court of the Principal District Judge, Vizianagaram
TOP 15/2024 and IA 663/2024

Between:
Guduru Ramakrishna .....Petitioner
And
Panthula Sreeram (Died) and Others ......Respondents

NOTICE

R7: Savita Srinivasa Rao, R/o D.No 18-1-19, Jaddavari Veedhi, Vizianagaram.

ఇందలి పిటిషనరు, మీరు మీతో పాటు మరికొందరు ఒకరిపై ఒకరు విజయనగరం కోర్టులో దావాలు దాఖలు చేసియున్నారు. విజయనగరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వున్న **OS 398/2016, OS 439/2017** దావాలు, విజయనగరం ఒకటవ అదనపు కోర్టులో వున్న **OS 400/2016** దావాలను విజయనగరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వున్న **OS 399/2016** దావాతో కలిపి విచారణ జరిపించుటకు జిల్లా కోర్టులో దాఖలు చేసిన ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం తే 14-8-2025దికి వాయిదా వున్నది. మీరు స్వయంగా గాని, మీ తరుపున లాయరు ద్వారా గాని మీకున్న ఆక్షేపణలు **తే 14-8-2025దీన ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు ఎదుట హాజరై దాఖలు చేయవలెను. లేనిచో ఉన్న ఆధారాలు మేరకు మీపై పరోక్షంగా తీర్మానం శ్రీ కోర్టువారు చేయుదురని ఈ పేపరు ప్రకటన మూలంగా తెలియజేయడమైనది.

V. Santhosh, Advocate
Cantonment, Vuda Colony,
Vizianagaram, Cell: 9885001434